క్లుప్తంగా

తాగునీటి సమస్య పరిష్కారానికి చర్యలు

గంగవరం: మొల్లేరు మొల్లేరు గ్రామంలో ఎంపీపీ కృష్ణారెడ్డి, జెడ్పీటీసీ సభ్యురాలు బేబీరత్నం, తహసీల్దార్ శ్రీమన్నారాయణ, ఎంపీడీవో శ్రీనివాసులు బుధవారం పర్యటించారు. ఈ సందర్భంగా గ్రామంలో మంచినీటి ట్యాంకులు సక్రమంగా పనిచేయక తాగునీటికి ఇబ్బందులు పడుతున్నామని, సమస్య పరిష్కరించాలని స్థానికులు కోరారు. వీధి కుళాయిలు సరిగ్గా పనిచేయడం లేదని, దీని కారణంగా దూరంగా ఉన్న బోర్లు నుంచి నీరు తెచ్చుకుంటున్నామని చెప్పారు. దీనిపై ఎంపీడీవో శ్రీనివాసులు స్పందించి తాగునీటి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

బోరు పనులు ప్రారంభం



పనులను ప్రారంభిస్తున్న ఎంపీటీసీ విజయకుమారి, సర్పంచ్ రాంబాబు

జి.మాడుగుల: మండలంలోని గాంధీనగరం గ్రామంలో బుధవారం బోరుబావి నిర్మాణ పనులను ఎంపీటీసీ మత్స్యరాస విజయకుమారి, సర్పంచ్ కిముడు రాంబాబు ప్రారంభించారు. ఈ బోరు నిర్మాణంతో గ్రామంలో తాగునీటి సమస్య తీరుతుందన్నారు. బోరు నిర్మాణానికి జిల్లా పరిషత్ నిధులు వెచ్చిస్తున్నట్టు చెప్పారు. వార్డు నెంబర్ సత్తిబాబు, గ్రామస్తులు పాల్గొన్నారు.

సేవలు సద్వినియోగం చేసుకోవాలి



ఆధార్ కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎంపీడీవో ఆశాజ్యోతి

చింతపల్లి: మండల కేంద్రంలో ఆధార్ కేంద్రాన్ని బుధవారం పునఃప్రారంభించారు. కొన్నేళ్లుగా నిర్వహిస్తున్న ఈ కేంద్రంలో నిర్వహణపై పలు ఆరోపణలు రావడంతో కలెక్టర్ సుమిత్‌కుమార్ ఆదేశాల మేరకు సేవలు నిలిపివేశారు. దీంతో వినియోగదారులు ఎదుర్కొంటున్న ఇబ్బందులపై దృష్టి సారించి ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు కేంద్రం సేవలను పునరుద్ధరించేందుకు చర్యలు తీసుకున్నారు. ఈ మేరకు ఆధార్ కేంద్రాన్ని ఎంపీడీవో ఆశాజ్యోతి పునఃప్రారంభించారు. ఆమె మాట్లాడుతూ ఆధార్ సేవలను అందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈవోపీఆర్డీ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

పొలంబడిపై సమీక్ష



చవిటిదిబ్బలులో పొలంబడి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న ఏవో ఉషారాణి

వై.రామవరం: మండలంలోని చవిటిదిబ్బలు గ్రామంలో బుధవారం వ్యవసాయ ఏఓ ఉషారాణి ఆధ్వర్యంలో పొలంబడి కార్యక్రమంపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సదస్సులో ఏఓ మాట్లాడుతు విత్తన శుద్ధి, యాజమాన్య పద్ధతిలో ప్రకృతి వ్యవసాయం చేయడం, తదితర అంశాలపై గత వారం పొలంబడి కార్యక్రమంలో రైతులకు ఇచ్చిన శిక్షణపై పరీక్ష నిర్వహించారు. దీనిపై తిరిగి పూర్తి అవగాహన కల్పించారు. వచ్చే వారం నిర్వహించే పొలంబడి కార్యక్రమానికి రైతులందరు తప్పనిసరిగా హాజరుకావాలని ఏఓ కోరారు.వీఏఏలు, వీహెచ్ఏలు, రైతులు పాల్గొన్నారు.

వలంటీర్లకు ఇంటర్వ్యూలు

కొయ్యూరు: ఎంపీడీవో లాలం సీతయ్య ఆధ్వర్యంలో బుధవారం వలంటీర్లకు ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఏడు ఖాళీలకు 11 మంది దరఖాస్తు చేసుకోగా వారిలో హాజరైన పది మందికి ఆయన ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఇంటర్వ్యూలు పాదదర్శకంగా జరిపామన్నారు. ఎంపికైన వారికి త్వరలో జాయింగ్ పత్రాలు అందజేస్తామన్నారు.

గుండెపోటుతో పాత్రికేయుడు మృతి

వీఆర్‌పురం: గుండెపోటుతో వీఆర్‌పురం గ్రామానికి చెందిన పాత్రికేయుడు బండి రామకృష్ణ (40) బుధవారం మృతిచెందారు. ఆయన పలు దినపత్రికల్లో విలేకరిగా పనిచేశారు. వివిధ పార్టీల నాయకులు, పలు సంఘాలవారు రామకృష్ణ భౌతికకాయాన్ని సందర్శించి కుటుంబ సభ్యులను పరామర్శించారు.

సేవలకు సలాం

వలంటీర్లకు వందనం

చింతపల్లి రూరల్ / గంగవరం: ఓ మహోన్నత ఆశయంతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన గ్రామ సచివాలయ వలంటీరు వ్యవస్థ దేశానికే ఆదర్శంగా నిలిచింది. సేవా భావాన్ని ప్రదర్శిస్తూ ఎందరో లబ్ధిదారులకు వలంటీర్లు అండగా నిలుస్తున్నారు. ఏ సమస్య ఉన్నా మేమున్నామంటూ భరోసానిస్తున్నారు. కోవిడ్ సమయంలో రోగులకు ఆత్మీయులు, కన్నవాళ్లు సైతం దగ్గర కెళ్లేందుకు భయపడిన సమయంలోనూ తమ ప్రాణాలను పణంగా పెట్టి వారికి సేవలందించిన వలంటీర్లు ఎందరో ఉన్నారు. వలంటీరు అంటే ఓ నిబద్ధత..ఓ లక్ష్యం..ఓ భరోసా అని రుజువు చేస్తున్నారు. మన్యంలో కొండలు, గుట్టలు దాటి లబ్ధిదారులకు ఇంటికెళ్లి పథకాలను, పింఛన్లు అందజేస్తూ నిస్వార్థ సేవలందిస్తున్నారు. ప్రభుత్వం అందిస్తున్న పథకాలను సక్రమంగా, సకాలంలో లబ్ధిదారులకు అందజేస్తున్నారు. ఇందుకోసం ఎంతదూరమైనా వెళ్లి లబ్ధిదారుడికి పథకాలతో పాటు ఆపదలో ఉన్న వారికి ఆపన్నహస్తం అందజేస్తూ సేవానిరతిని చాటుతున్నారు.



రోగికి పింఛన్ అందజేస్తున్న వలంటీర్ అప్పలరాజు(ఫైల్)

నా పేరు లంకా పెద్దకాపు, గంగవరం మండలం, మొల్లేరు గ్రామం. గత ఏడాది నాకు తీవ్ర అనారోగ్యం చేసింది. రాజమహేంద్రవరంలో ప్రైవేటు ఆసుపత్రిలో నాకు ఆపరేషన్ చేశారు. ఆ సమయంలో చిల్లి గవ్వ లేదు. మా గ్రామ వలంటీరు బండి అప్పలరాజు దొర సొంత ఖర్చులు భరించి రాజమండ్రి ఆస్పత్రికి వచ్చి నాకు పింఛన్ సొమ్ము అందించాడు. కాగా నా ఆరోగ్య విషయాలు వైద్యులతో మాట్లాడాడు. నాకు ఈ రోజు ఆదాయ పత్రాన్ని వెంటనే ఇప్పించాడు.



బాలరాజుకు ఆర్థికసాయమందిస్తున్న వలంటీర్ పరమేష్(ఫైల్)

నా పేరు బాలరాజు మాది చింతపల్లి మండలం కొత్తపాలెం పంచాయతీ పెద్దగడ్డ. నాకు గతంలో జరిగిన బైక్ యాక్సిడెంట్‌లో తీవ్ర గాయాలయ్యాయి. విషయం తెలుసుకున్న మా గ్రామ వలంటీర్ తన సొంత డబ్బులు రూ.4వేలు అందజేసి ఔదార్యం చాటుకున్నారు. వలంటీరు అందించిన ఆ డబ్బులు నాకు ఎంతగానో ఉపయోగపడ్డాయి.

అందరికీ సంక్షేమమే జగనన్న ధ్యేయం



గ్రామస్తులకు సంక్షేమ పథకాల బ్రోచర్‌ను అందజేస్తున్న పాడేరు ఎమ్మెల్యే కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి



మద్దిగరువు గ్రామంలోని వృద్ధురాలితో మాట్లాడుతున్న అరకు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ

కొయ్యూరు:వైఎస్సార్‌సీపీకి ప్రజల మద్దతు మెండుగా ఉందని, పాడేరు ఎమ్మెల్యే కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి అన్నారు. ప్రభుత్వంపై ప్రజలు చూపిస్తున్న ఆదరణను చూసి తట్టుకోలేక ప్రతిపక్షాలు తప్పుడు ప్రచారాలు చేస్తున్నాయని ఆమె విమర్శించారు. చీడిపాలెం పంచాయతీలో కాకరపాడు, సింగవరం, ఐటీడీఏ కాలనీలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఆమెకు గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు. కార్యక్రమంలో భాగంగా ఆయాగ్రామాల్లో 245 గడపలను ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి సందర్శించారు. ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పథకాల అమలుతీరు, సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి మాట్లాడుతూ ప్రభుత్వం పేదలకు అండగా నిలబడి, వారికి అన్ని విధాలుగా ఆదుకుంటూ, న్యాయం చేస్తోందన్నారు. దేశంలో మరెక్కడా లేని విధంగా మన రాష్ట్రంలో జగనన్న పాలనలో పెద్ద ఎత్తున సంక్షేమ పథకాలు అమలవుతున్నాయన్నారు. ఐటీడీఏ కాలనీలో తాగునీటి సమస్యపై స్థానికులు తెలియజేయగా, త్వరితగతిన సమస్య పరిష్కరిస్తామని ఆమె హామీ ఇచ్చారు. ప్రభుత్వం అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందజేస్తోందన్నారు. జగనన్న సురక్ష కార్యక్రమంలో వెలుగులోకి వచ్చిన సమస్యలను పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు.ఎంపీపీ బడుగు రమేష్, జెడ్పీటీసీ సభ్యుడు వారా నూకరాజు, వైస్ ఎంపీపీ నూకాలమ్మ, ఎంపీటీసీ సభ్యురాలు పిల్లా గంగాభవానీ, మండల పార్టీ అధ్యక్షుడు జల్లి బాబులు, చింతపల్లి ఏఎంసీ చైర్ పర్సన్ రాజులమ్మ, డైరెక్టర్ అచ్యుత్, సచివాలయ కన్వీనర్ తిరుపతి, సోషల్ మీడియా కన్వీనర్ బల్లా ప్రసాద్, నాయకులు, శేఖర్, సావిత్రి, రాజుబాబు, శ్రీను, నాయుడు తదితరులు పాల్గొన్నారు.

గడప గడపకు సంక్షేమం

అనంతగిరి: హోరు వర్షంలో సైతం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం విజయవంతంగా సాగింది. జగనన్న పాలనలో గడప గడపకు సంక్షేమం చేకూరుతుందని, ప్రభుత్వం పార్టీలకతీతంగా సంక్షేమ పథకాలను అమలుచేస్తోందని అరకు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ చెప్పారు. మండలంలోని వాలసీ పంచాయతీ బోడ్డపాడు, గొర్రెగుమ్మి, జెండాగరువు, మద్దిగరువు, చీమగెడ్డ,పుట్టపాడు, పోర్లుబంధ ఏడు గ్రామాల్లో బుధవారం జరిగిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్నారు. జోరు వర్షాన్ని సైతం లెక్కచేయకుండా ఎమ్మెల్యే పాల్గుణ, స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులతో కలిసి ఇంటింటికీ వెళ్లారు. ఆయా గ్రామాల్లో 286 గడపలను ఎమ్మెల్యే సందర్శించారు. ఆయనకు గ్రామస్తులు ఘనంగా స్వాగతం పలికారు. ఇంటింటికీ వెళ్లి యోగ క్షేమాలు, సంక్షేమ పథకాల అమలుతీరును అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ మాట్లాడుతూ ప్రజల చెంతకే పాలన అందించేందుకు సీఎం జగన్‌మోహన్‌రెడ్డి గ్రామ సచివాలయం, వలంటీర్ వ్యవస్థను ప్రజలకు అందుబాటులోకి తీసుకొచ్చారన్నారు. వలంటీర్లను సేవకులుగా గుర్తించాల్సిపోయి, వారిపై ఆరోపణలు చేస్తున్నారని, అలాంటి వారిని ప్రజలు క్షమించే పరిస్థితిలేదన్నారు. సరైన విధంగా గుణపాఠం చెబుతారన్నారు. గొర్రెగుమ్మి, జెండాగరువు గ్రామాల్లో గిరిజనులు వినతుల మేరకు తాగునీరు, రోడ్డు సదుపాయం కల్పిస్తామని హామీ ఇచ్చారు. ఎంపీపీ శెట్టి నీలవేణి, ఎస్టీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శెట్టి గంగాధర స్వామి, మండల పార్టీ అధ్యక్షుడు శెట్టి ఆనంద్, సర్పంచ్ సన్యాసిరావు, వైస్ ఎంపీపీ-2 దూరు జయవర్ధిని, మార్కెట్ యార్డు డైరెక్టర్ కొర్రా సూర్యానారాయణ, మాజీ సర్పంచ్ స్వామి, నాయకుడు మధుసూదన్, గంగులు, ఎంపీడీవో కుమార్, ఐసీడీఎస్ పీవో సంతోషికుమారి, పాల్గొన్నారు.

జగనన్న సురక్షతో గిరిజనులకు రక్ష



సీలేరులో పత్రాలు అందజేస్తున్న అధికారులు



మారేడుమిల్లిలో సర్టిఫికెట్లు అందుకున్న లబ్ధిదారులతో ప్రజాప్రతినిధులు, అధికారులు



దేవరమడుగులులో మాట్లాడుతున్న తహసీల్దార్ శ్రీనివాసరావు

హుకుంపేట: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలుచేస్తున్న జగన్న సురక్ష కార్యక్రమం జిల్లా వ్యాప్తంగా విజయవంతంగా సాగుతోంది. వివిధ పత్రాల కోసం దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు సత్వరమే ధ్రువీకరణ పత్రాలు మంజూరవుతున్నాయి. దీంతో పాటు సమస్యలను సత్వరమే పరిష్కరిస్తుండడంతో గిరిజనుల ఆనందానికి అవధుల్లేవు. ఏళ్ల తరబడి అందని సర్టిఫికెట్లు గంటల్లోనే మంజూరవుతుండడంతో సర్వత్రా హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి. ఈ సందర్భంగా గ్రామాల్లో జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన జగనన్న సురక్ష కార్యక్రమం గిరిజనులకు రక్షగా నిలిస్తోందన్నారు. గడప వద్దకే అన్ని రకాల సేవలు అందుతున్నాయన్నారు. ఈ కార్యక్రమం ద్వారా సత్వరమే సమస్యలు పరిష్కారమవుతున్నాయన్నారు. జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

- హుకుంపేట మండలంలోని ములియపుట్టు, మఠం గ్రామాల్లో జరిగిన కార్యక్రమాల్లో ఎంపీపీ కూడా రాజుబాబు, జెడ్పీటీసీ సభ్యుడు రేగం మత్స్యలింగం, ఎంపీడీవో వెంకటరావు, తహసీల్దార్ రాజ్యలక్ష్మి, జిల్లా వాణిజ్య విభాగ అధ్యక్షుడు ఒంటుబు శామ్యూల్, డీటీ రంగారావు, జేసీఎస్ మండల ఇన్‌చార్జి రామకృష్ణ, సర్పంచ్ మఠం శాంతకుమారి, ఎంఎల్‌వో శివరామ్, యువజన విభాగ జిల్లా ప్రధాన కార్యదర్శి నైని సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు. ఆయా గ్రామాల్లో 1311 మందికి ధ్రువపత్రాలు అందజేశారు.

పెదబయలు: మండలంలోని గోమంగి, అడుగుల పుట్టు గ్రామాల్లో జరిగిన కార్యక్రమాల్లో 379 మందికి వివిధ ధ్రువీకరణ పత్రాలు అందజేశారు. జెడ్పీటీసీ కూడ బొంజుబాబు, ఎంపీడీవో పూర్ణయ్య, తహసీల్దార్ కృష్ణారావు, వైస్ ఎంపీపీలు పాంగి సోనె, రాజుబాబు, సర్పంచ్ జెట్టో, మాజీ ఎంపీపీలు సూర్యనారాయణ, ఉమామహేశ్వరరావు, మాజీ సర్పంచ్ సింహాచలం, సీపీఎం నాయకుడు పృథ్వీ రాజ్ తదితరులు పాల్గొన్నారు.

చింతపల్లిరూరల్: మండలంలో కిటుముల, తమ్ముంగుల గ్రామాల్లో జరిగిన కార్యక్రమాల్లో 530 మందికి ధ్రువపత్రాలు అందజేశారు. ఎంపీపీ అనూషదేవి, జెడ్పీటీసీ సభ్యుడు పోతురాజు బాలయ్య, ఎంపీడీవో ఆశాజ్యోతి, తహసీల్దార్ లచ్చపాత్రుడు, మండల పార్టీ అధ్యక్షుడు మోరిరవి, మండల కన్వీనర్ గణబాబు, ఏపీవో కోండబాబు, సర్పంచ్‌లు గెమ్మిల రమణమ్మ, లక్ష్మయ్య, మహేశ్వరి పాల్గొన్నారు.

సీలేరు: దారకొండలో జరిగిన కార్యక్రమంలో 30 గ్రామాలకు చెందిన 1125 మందికి వివిధ రకాలధ్రువీకరణ పత్రాలను అందజేశారు. ఎంపీపీ కుమారి, ఎంపీడీఓ ఉమామహేశ్వరరావు, తహసీల్దార్ ప్రసాద్, డీటీ కుమారస్వామి, సర్పంచ్ రాజు, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు బొబ్బిలి లక్ష్మణ్, మండల బీసీ సెల్ అధ్యక్షుడు బుజ్జి, ఈఓఆర్డీ పాపారావు, కార్యదర్శి శ్రీనివాస్ పాల్గొన్నారు.

అడ్డతీగల: మండలంలోని తుంగమడుగులలో జరిగిన కార్యక్రమంలో 543 మందికి ధ్రువపత్రాలు అందజేశారు.ఎంపీడీవో బాపన్నదొర సర్పంచ్ చెదల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

గంగవరం: మండలంలోని మొల్లేరులో జరిగిన కార్యక్రమంలో 360 మందికి ధ్రువీకరణ పత్రాలు అందజేశారు. ఎంపీపీ పల్లాల కృష్ణారెడ్డి, జెడ్పీటీసీ బేబీరత్నం, సర్పంచ్ కుంజం లక్ష్మి, తహసీల్దార్ శ్రీమన్నారాయణ, ఎంపీడీవో శ్రీనివాసులు, వైస్ ఎంపీపీ కొటికలపూడి రామతులసి, ఈవోపీఆర్డీ నరసింగరావు, కార్యదర్శి ప్రసాద్, సచివాలయ కన్వీనర్ తలారి శ్రీను, నాయకులు కొండారావు, పాపారావు, పెద్దకాపు, పట్టాలయ్య తదితరులు పాల్గొన్నారు.

మారేడుమిల్లి: మండలంలోని తాడేపల్లిలో జరిగిన కార్యక్రమంలో ఎంపీపీ సార్ల లలిత కుమారి, ఎంపీడీవో వి.శ్రీనివాసరావు, ఎమ్మార్వో పి.శ్రీనివాసరావు, మండల పార్టీ కన్వీనర్ సత్తి సత్యనారాయణ రెడ్డి, మండల జేసీఎస్ కన్వీనర్ గొర్లె అనిల్ ప్రసాద్ (బాబీ), నాయకులు సార్ల లింగారెడ్డి, తుంబుడు వినయ్ రెడ్డి, మూర్ల నీలం రెడ్డి, కుత్తల సుగ్గిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రాజవొమ్మంగి: మండలంలో జరిగిన కార్యక్రమాల్లో ఎంపీపీ గోము వెంకటలక్ష్మి, జెడ్పీటీసీ ఒడుగుల జ్యోతి, సర్పంచ్‌లు రమణి, భీంరెడ్డి, ఎంపీడీవో యాదగిరీశ్వరరావు, తహసీల్దార్ వై.వి.సుబ్రహ్మణ్యాచారి, డీటీ సత్యనారాయణ, సీడీపీవో దైవమణి, నాయకులు దాట్ల వెంకటేష్‌రాజు, బొడ్డు వెంకటరమణ, కుశరాజు, మండల పార్టీ కన్వీనర్ సింగిరెడ్డి రామకృష్ణ, జేసీఎస్ మండల ఇన్‌చార్జి కొంగర మురళీకృష్ణ, వైస్ ఎంపీపీ జుర్రా రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు. 171 మందికి వివిధ ధ్రువపత్రాలు అందజేశారు.

దేవీపట్నం: మండలంలోని పూడిపల్లి పంచాయతీలో పి.గొందూరు, ఆర్‌అండ్‌ఆర్ కాలనీల్లో జరిగిన కార్యక్రమాల్లో ఎంపీపీ కుంజం మురళీ, జెడ్పీటీసీ సభ్యురాలు శిరశం సత్యవేణి, సర్పంచ్ కలుం నర్సయమ్మ, ప్రత్యేకాధికారి, గిరిజన సంక్షేమ శాఖ డీడీ జాన్, తహశీల్దార్ సత్యనారాయణ, ఎంపీడీవో కె.రత్నకుమారి, నాయకులు కందుల బాబ్జి, గారపాటి మురళీకృష్ణ, కలుం శ్రీనివాస్‌దొర తదితరులు పాల్గొన్నారు. 140 మందికి వివిధ రకాల ధ్రువపత్రాలు అందజేశారు.

వై.రామవరం: మండలంలోని దేవరమడుగులు గ్రామంలో జరిగిన 223 మందికి వివిధ ధ్రువపత్రాలు అందజేశారు. ఎంపీపీ ఆనందరావు, జెడ్పీటీసీ సభ్యురాలు కర్ర వెంకటలక్ష్మి, సర్పంచ్ ముత్యాల నూకరాజు, తహసీల్దార్ సీహెచ్.శ్రీనివాసరావు, వీఆర్ఓ రాజు, పాల్గొన్నారు.



తుంగమడుగులలో సర్టిఫికెట్లు అందజేస్తున్న ఎంపీడీవో బాపన్నదొర, సర్పంచ్ కృష్ణ




మొల్లేరులో ధ్రువపత్రాలు అందజేస్తున్న ప్రజాప్రతినిధులు




దేవీపట్నంలో మాట్లాడుతున్న ఎంపీపీ కుంజం మురళీ




వాతంగిలో ధ్రువీకరణ పత్రాలు అందజేస్తున్న ప్రజాప్రతినిధులు, అధికారులు



మఠంలో ధ్రువపత్రాలు అందజేస్తున్న ఎంపీపీ రాజుబాబు, జెడ్పీటీసీ మత్స్యలింగం



గోమంగిలో ధ్రువపత్రాలు పంపిణీ చేస్తున్న జెడ్పీటీసీ బొంజుబాబు, అధికారులు



చింతపల్లిలో ధ్రువపత్రాలు అందజేస్తున్న ఎంపీపీ అనూషదేవి, జెడ్పీటీసీ బాలయ్య

మన్యం ఫలాలకు గిరాకీ

- భారీగా మామిడికాయలు, పనసపండ్లు
- ప్రారంభమైన సీతాఫలం సీజన్
- క్రేట్ రూ. 600 పైమాటే
- పెరుగుతున్న ధరలు



డముకు సంత నుంచి పనసపండ్లను మైదాన ప్రాంతాలకు తరలిస్తున్న దృశ్యం



సంతలో విక్రయానికి సిద్ధంగా ఉన్న మామిడి, సీతాఫలాలు

అనంతగిరి: మండలంలోని బుధవారం జరిగిన డముకు వారపు సంత మామిడి, పనసపళ్ల కళకలాడింది. ఈ వారం నుంచే సీతాఫలం పండ్ల సీజన్ ప్రారంభం కావడంతో అమ్మకాలు చేసేందుకు గిరిజనులు పెద్ద ఎత్తున తీసుకువచ్చారు.

డముకు సంతలో జోరుగా మార్కెట్

నిమ్మలపాడు, వాలసీ, పెద్దబిడ్డ, గుమ్మ నాలుగు పంచాయతీలకు డముకు వారపు సంతపైనే ఆధారపడతారు. గిరిజనులు పండించుకున్న అటవీ ఉత్పత్తులను, అటవీ ఫలసాయాలను విక్రయించేందుకు వారపు సంతకు తీసుకువస్తారు. మామిడి, పనసపండ్ల సీజన్ చివరి దశకు చేరుతుండడంతో పెద్ద ఎత్తున గిరిజనులకు అటవీ ఫలసాయాలను తీసుకువస్తున్నారు. ఈ వారం వారపు సంతలోని మామిడికాయలు కిలో రూ.10 ధర పలికింది. పనస పండు ఒక్కోటి రూ.100పైమాటే.. సీతాఫలం సీజన్ ప్రారంభం అయింది. ఈ వారమే మొదటివారం కావడంతో సీతాఫలం క్రేట్ పండ్లు రూ. 600లకు పైగా పలికింది. మైదాన ప్రాంతాలకు చెందిన వ్యాపారులు వారపు సంతకు పెద్ద ఎత్తున తరలి వచ్చారు. పనసపండ్లు, మామిడికామలు, సీతాఫలాన్ని గిరిజనులు నుంచి కొనుగోలు చేసి, వాహనాల్లో మైదాన ప్రాంతాలకు తరలించారు.

ప్రకృతి సాగుతో అధిక దిగుబడులు



మొల్లేరులో ప్రకృతి వ్యవసాయ సాగుపై అవగాహన కల్పిస్తున్న అధికారులు

గంగవరం: ప్రకృతి సాగుతో అధిక దిగుబడులు సాధించవచ్చని ప్రకృతి వ్యసాయ ప్రాంతీయ అధికారులు కె.ప్రకాశ్, హేమంత్‌కుమార్, తాతారావు చెప్పారు. మొల్లేరు, పిడతమామిడి ప్రాంతాల్లో ప్రకృతి వ్యవసాయశాఖ చేస్తున్న క్షేత్రాలను అధికారుల బృందం పరిశీలించింది. ఈ సందర్భంగా ప్రకృతి వ్యవసాయం సాగు చేసే రైతులకు వారు పలు సూచనలు చేశారు. ప్రకృతి వ్యవసాయాన్ని ప్రభుత్వం ప్రోత్సాహిస్తుందన్నారు. తక్కువ ఖర్చుతోనే అధిక దిగుబడులను చాలా మంది రైతులు సాధిస్తున్నారన్నారు. ప్రకృతి సాగుపై అధికారులు రైతులకు అవగాహన కల్పించారు. ఏటీఎం ప్లాంట్స్‌ను పరిశీలించి ప్రకృతి సాగు విధానం గురించి రైతులను అడిగి తెలుసుకున్నారు. రైతుల అనుసరిస్తున్న సాగు విధానాలు గురించి ఆరా తీశారు. రైతులు వారి దృష్టికి తీసుకువచ్చిన పలు సమస్యలపై ప్రాంతీయ అధికారులు వివరణ ఇచ్చారు.. ప్రకృతి వ్యవసాయ సిబ్బంది గంగరాజు, రాంబాబు, సురేష్, మహేష్, కాటుమస్వామి, నూకేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

రైతులకు మొక్కల పంపిణీ



మొక్కలను పంపిణీ చేస్తున్న ఏపీవో మూర్తి

పెదబయలు: మండలంలోని 22 గ్రామ పంచాయతీల పరిధిలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో భాగంగా 292 మంది రైతులకు సిల్వర్ ఓక్ మొక్కలు పంపిణీ చేసినట్టు ఏపీవో కె.ఎల్.ఎన్.మూర్తి అన్నారు. మండలంలోని బొండాపల్లి పంచాయతీ తొట్టాడిపుట్టు గ్రామంలో రైతులకు పంపిణీ చేసిన సిల్వర్ ఓక్ మొక్కలను ఆయన బుధవారం పరిశీలించారు. రైతులు ఇచ్చిన మొక్కలు జాప్యం చేయకుండా వెంటనే నాటాలని, గోతులు లోతుగా తీసి నాటాలని, పశువుల నుంచి రక్షణగా కంచే ఏర్పాటు చేసుకోవాలన్నారు. ప్రభుత్వం ఆసక్తి కలిగిన ప్రతీ రైతుకు హార్టీకల్చర్ ద్వారా మొక్కలు పంపిణీ చేయడంతో వాటి పెంపకానికి కూడ డబ్బులు చెల్లిస్తోందన్నారు. రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఉపాధి పథకంలో గుర్తించిన పనులను వేతనదారులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఉపాధి కూలీలు, రైతులు పాల్గొన్నారు.

వ్యాన్ బోల్తా: ట్రాఫిక్‌కు అంతరాయం



గంగవరం: మండల కేంద్రంలోని పాత బ్యాంకు వీధి వద్ద కలపలోడుతో కామరాజేపేట వైపు వెళ్తున్న వ్యాన్ అదుపు తప్పి బోల్తా పడింది. దీంతో బుధవారం రాత్రి గంట పాటు ట్రాఫిక్ స్తంభించింది. జాతీయ రహదారి నిర్మాణ పనుల్లో భాగంగా జడేరు వైపు నుంచి వస్తున్న లారీ అదుపు తప్పడంతో మలుపు వద్ద తిరగబడింది. ఈ ప్రమాదంలో లారీ డ్రైవర్ కేబిన్‌లో ఇరుక్కుపోవడంతో స్థానికులు ఆయనను బయటకు తీశారు. లారీ బోల్తా పడడంతో వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి. ఎస్ఐ చినబాబు, ఏఎస్ఐ రజాక్ సంఘటన స్థలానికి చేరి ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించారు. ప్రమాదంలో ఎవరికీ గాయాలు కాకపోవడంతో అందరూ ఊపిరిపీల్చుకున్నారు. సరిగ్గా నెలరోజుల క్రితం ఇదే వ్యాన్ బోల్తా పడిన ఘటనలో ఒకరు మృతి చెందగా, పదుల సంఖ్యలో గాయాలపాలైన సంగతి తెలిసిందే.

నేడు హరిపాలెం మరిడిమాంబ పండగ

అచ్యుతాపురం(అనకాపల్లి) : హరిపాలెం గ్రామంలో ఈ నెల 13న మరిడిమాంబ పండగను ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తయ్యాయి. ఆలయాన్ని సుందరంగా అలంకరించారు. తెల్లవారుజాము నుంచే అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులు భారీగా తరలిరానున్నారు.

సాక్షి

మీరు సాక్షి చందాదారులుగా చేరదలుచుకున్నారా!
లేదా మీకు పేపరు అందటంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయా!
సంప్రదించవలసిన నెంబరు
9966329167, 9912440601

శ్రీశ్రీశ్రీ దారాలమ్మ అమ్మవారి దేవస్థానం

దేవాదాయ ధర్మాదాయ శాఖ

దారకొండ గ్రామము, జి.కె.వీధి మండలం, అల్లూరి సీతారామరాజు జిల్లా -531133

టెండరు కం బహిరంగ వేలం ప్రకటన

అల్లూరి సీతారామరాజు జిల్లా, జి.కె.వీధి మండలం, దారకొండ గ్రామములో వేంచేసియున్న **శ్రీ దారాలమ్మ అమ్మవారి దేవస్థానము** నందు ఈ క్రింద వివరించబడిన ఐటమ్స్‌నకు తేది. **22-07-2023**న శనివారం **ఉదయం 10-00 గం॥లకు** టెండర్ కమ్ బహిరంగ వేలం నిర్వహించబడును.

వ.సె.	వివరములు	కాలపరిమితి	ప్రథమ ధరావత్తు
1.	శ్రీ అమ్మవారి దేవస్థానము ప్రాంగణములో పూజా ద్రవ్యములు అమ్ముకొను హక్కు కొరకు	తేది 01-08-2023 నుండి 31-07-2024 వరకు 2వ సం॥నకు 10% పెంపుదలతో	రూ॥ 20,000/-
2.	శ్రీ అమ్మవారికి భక్తులచే సమర్పించబడి వదిలివేసిన వస్త్రములు (అనగా చీరలు, రవిక గుడ్డలు) తీసుకునే హక్కు కొరకు	తేది 01-08-2023 నుండి 31-07-2024 వరకు 2వ సం॥నకు 10% పెంపుదలతో	రూ॥ 10,000/-
3.	శ్రీ అమ్మవారి దేవస్థానముచే నిర్ణయించబడిన ప్రదేశములో ఫోటోలు, యంత్రములు మరియు తాళ్ళు అమ్ముకొను హక్కు కొరకు	తేది 01-08-2023 నుండి 31-07-2024 వరకు 2వ సం॥నకు 10% పెంపుదలతో	రూ॥ 10,000/-
4.	శ్రీ అమ్మవారికి భక్తులు సమర్పించగా వచ్చిన తలనీలాలు తీసుకొనే హక్కు కొరకు	తేది 01-08-2023 నుండి 31-07-2024 వరకు 2వ సం॥నకు 10% పెంపుదలతో	రూ॥ 10,000/-

వేలంపాట షరతులు

1. వేలంపాటలో పాల్గొనదలచిన వారు ప్రథమ ధరావత్తు వేరువేరుగా ఏదైనా జాతీయ బ్యాంకు నందు కార్యనిర్వహణాధికారి, శ్రీ దారాలమ్మ అమ్మవారి దేవస్థానం, దారకొండ గ్రామం, జి.కె.వీధి మండలం, అల్లూరి సీతారామరాజు జిల్లా పేరున డి.డి. సమర్పించవలెను.
2. పాట ముగిసిన వెంటనే పాట సొమ్ము మొత్తం చెల్లించవలెను.
3. ఈ వేలంపాట హిందూ దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారులు మంజూరు ఉత్తర్వులకు లోబడి దేవాదాయశాఖ అధికారులు పర్యవేక్షణలో పై దేవస్థానం కార్యనిర్వహణాధికారి వారిచే జరుపబడుచున్నది. హిందూ మతమునకు చెందిన వారు మాత్రమే పాటలో పాల్గొనుటకు అర్హులు.
4. ఈ వేలంపాటలో పాల్గొనదలచిన వేలంపాటదారులు వారి యొక్క అడ్రస్ ప్రూఫ్ నిమిత్తం ఓటర్ ఐడి కార్డు/ రేషన్ కార్డు/ ఆధార్ కార్డు/ పాన్ కార్డులలో ఏదైనా ఒక జిరాక్స్ కాపీ సమర్పించవలెను.
5. ఈ బహిరంగ వేలంపాటలో పాల్గొనదలచినవారు దేవస్థానమునకు ఏవిధమైన బకాయిలు గాని, కోర్టు లావాదేవీలు ఉన్నవారు పాటలో పాల్గొనరాదు.
6. ఏ కారణం తెలపకనే ఎవ్వరికైనా పాటలో పాల్గొనకుండా చేయుటకు గాని, పాట వాయిదా వేయుటకు గాని దేవస్థానము కార్యనిర్వహణాధికారి వారికి అధికారము కలదు.

పూర్తి వివరములకు కార్యాలయం పనిచేయు వేళల్లో కార్యనిర్వహణాధికారిని సంప్రదించి తెలుసుకొనవచ్చును.

దారకొండ గ్రామం
తేది: 12-07-2023

సం/- టి.సాంబశివరావు
కార్యనిర్వహణాధికారి